# డీఐజీని కలిసిన ఎస్పీ

**విశాలాంధ్ర-రాయచోటి:** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ను కర్నూలు డీఐజీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంలో జిల్లా పోలీసు కార్యకలాపాలు, ప్రజా భద్రతా చర్యలు, నేర నియంత్రణ పట్ల అనుసరిస్తున్న వ్యూహాలపై విశదంగా చర్చ జరిగింది. డీఐజీ మాట్లాడుతూ ప్రజా భద్రత ప్రథమ కర్తవ్యమని ప్రతి పోలీసు అధికారి గుర్తుంచుకోవాలి. బాధితులకు వేగవంతమైన న్యాయం అందించడం ద్వారా పోలీసులు ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందగలరు. డీఐజీ సూచనలను అమలు చేస్తూ జిల్లాలో ప్రజలకు మరింత చేరువైన పోలీసింగ్ అందించడానికి కృషి చేస్తామని, ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో జిల్లా పోలీసులు అహర్నిశలు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు.

# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 24 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

యుసిఐఎల్ సమస్యలను

## పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్:** యుసిఐఎల్ లో సమస్యలను పరిష్కరించి, పర్యావరణ సహితంగా ప్రాజెక్టును నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యు.సి.ఐ.ఎల్) సమస్యలపై ప్రాజెక్టు అధికారులు, పులివెందుల డివిజన్ రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాటాడుతూ యుసీఐఎల్ ప్రాజెక్టులో ఎలాంటి భూ, ఇతర సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని పులివెందుల ఆర్డీవోను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని పునరావాసం కోరుతున్న కేకే కొట్టాల గ్రామాల ప్రజలు రైతులతో మాట్లాడి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలన్నారు. గతంలో ప్రాజెక్టు కోసం మంజూరైన భూములను త్వరతిగతిన వారికి అప్పజెప్పాలన్నారు. ప్రాజెక్టు నిర్వహణ, భద్రతాపరమైన అంశాల్లో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు.

..మిగతా 2లో

# పరిహా(సం)రం

- విధ్వంసానికి ఆరు నెలలు పూర్తి..
- 1042.51 హెక్టార్లలో పంట నష్టం
- 1355 మంది రైతులు అర్హులుగా గుర్తింపు
- ఆ మేరకు నివేదికలు అందజేత
- ఇంత వరకు పైసా విదిల్చని ప్రభుత్వం
- అరటి రైతుల ఆత్మఘోష




విశాలాంధ్ర-లింగాల

అరటి రైతుల పరిహారం అందని ద్రాక్షలా మారింది. పులివెందుల ప్రాంతంలో పెనుగాలుల విధ్వంసానికి ఆరు నెలలు పూర్తయినా ఇంత వరకు పరిహారం అందకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అప్పట్లో 1042.51 హెక్లార్ల పంట నష్టం సంబవించింది. 1355 మంది రైతులు పరిహారానికి అర్హులుగా ఉద్యానశాఖ గుర్తించింది. ఆ మేరకు పంట నష్ట నివేదికలు ప్రభుత్వానికి ఉద్యానశాఖ అందజేసింది. కానీ ఇంత వరకు పైసా కూడా ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందలేదు. ఏటా వేసవిలో పెనుగాలులు రావడం సహజమే. యేటా ఏప్రిల్ ఆఖరు లేదా మే మొదటి వారంలో ఈదురుగాలులు వస్తాయి. కానీ ఈ దఫా ముందస్తుగా గాలివాన బీభత్సం సృష్టించింది. ఇప్పటి వరకు నాలుగు విడతలుగా ఈదురు గాలులు సంబవించాయి.

..మిగతా 2లో

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించండి: ఎమ్మెల్సీ

**విశాలాంధ్ర-అట్లూరు:** రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 20వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) సమస్యలపై ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి సమావేశాలలో స్పీకర్ అనుమతితో ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మాట్లాడారు. అరకొర వేతనం కేవలం రూ.10,500తో ప్రతి నిత్యం రెవెన్యూశాఖలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సేవలందిస్తున్నారని ఈ వేతనం కూడా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే పెంపుదల చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వమే తిరిగి అధికారంలో ఉన్నందున ప్రభుత్వం స్పందించి అరకొర వేతనాలతో ఇబ్బందులు పడుతూ పనిచేస్తున్న వీరిని గుర్తించి వేతనాలు పెంచి వీర అభివృద్ధికి దోహదపడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నల్లిపోగు నాగేశం. కొమ్మది ఈశ్వరయ్య మాట్లాడుతూ విజ్ఞాపన పత్రాన్ని అందించి కోరిన వెంటనే మరుసటి రోజు నమండలంలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామ సీమల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

**విశాలాంధ్ర-రాయచోటి:** గ్రామ సీమల అభివృద్ధికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కోరారు. జిల్లా కలెక్టరు కార్యలయంలో పంచాయతీ పురోగతి సూచిక 2.0 మీద జిల్లాలోని అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, డివిజనల్ డెవలప్ మెంట్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఒకరోజు వర్క్ షాప్ సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఒకరోజు వర్క్ షాప్ నందు 2030నాటికి సుస్తిరాభివృద్ధి లక్ష్యాల సాధనను స్థానిక స్థాయిలో సాధించడానికి పంచాయతీ రాజ్ సంస్థల సంస్థాగత సామర్థ్యాలను పెంపొందించడానికి పంచాయతీల పనితీరు పర్యవేక్షించడానికి పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ (ఎంఓపిఆర్) వారు రూపొందించిన పంచాయతీ పురోగతి సూచిక (పిఎఐ1.0)పై శిక్షణ నిర్వహించడం జరిగినది. స్థానిక ప్రణాళికను జాతీయ స్థాయిలో ఉన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డిజిఎస్)తో అనుసంధానం చేయడానికి వ్యూహాత్మక సాధనంగా పనిచేస్తుందని, నిర్మాణాత్మక సంస్థాగత యంత్రాంగం ద్వారా వివిధ వనరులను, భాగస్వాములను ఏకీకృతం చేయుచూ స్థానిక డేటా పాయింట్ల నుండి స్థానిక లక్ష్యాలను నిర్ణయించడానికి, థీమాటిక్ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించడానికి పురోగతి సూచిక 2.0(పిఎఐ 2.0) బేస్ లైన్ డేటాను అందిస్తుందని తెలియజేయడం జరిగినది.

## సుగవాసికి శాసనసభలో మౌనం పాటించి నివాళులు

**విశాలాంధ్ర-రాయచోటి రూరల్:** రాష్ట్ర శాసనసభలో గౌరవనీయులు స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రాయచోటి పెద్దాయన కీ:శే: పాలకొండ్రాయుడు రాజకీయ ప్రస్థానం మరియు రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు గురించి అసెంబ్లీలో చాలా అద్భుతంగా తెలియజేసి, నివాళులు అర్పించి 2 నిముషాలు సభ మొత్తం నిలబడి మౌనం పాటించి సంతాపం తెలియజేసారు.

..మిగతా 2లో

# హద్దు మీరొద్దు

- పోస్టులు పెడితే కేసులు తప్పవు
- కవ్విస్తే కఠిన చర్యలు
- సోషల్‌మీడియాను అడ్డగోలుగా వాడొద్దు
- జిల్లాలో పలువురిపై కేసులు నమోదు
- ప్రెస్‌మీట్‌లో కడప ఎస్పీ విశ్వనాథ్ వెల్లడి

**విశాలాంధ్ర-కడప:** సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు, అసభ్యకర వ్యాఖ్యలు, అసభ్యకర పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తప్పవని కడప ఎస్పీ విశ్వనాథ్ హెచ్చరించారు. కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలు, బాలికలు, పలువురు అధికారులు, న్యాయ వ్యవస్థపై సోషల్‌మీడియాలో పలు పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. పలు ఫిర్యాదులపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో పోస్టులపై ఇప్పటికే నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఆలోచించి పోస్ట్ చేయాలని సూచించారు. యువత సోషల్ మీడియాని మంచి కోసమే వినియోగించాలని సూచించారు. అభ్యంతరకర పోస్టులు గుర్తిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన kadapapolicesocialmedia@gmail.com లేదా వాట్సాప్ నెంబర్ 9121100686కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## క్లుప్తంగా

### పరిశుభ్రత పనులు వేగవంతం

**విశాలాంధ్ర-రైల్వేకోడూరు:** మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం పరిసర ప్రాంతాలలో మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ ఇఒ డివి ప్రసాద్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సంగరాజు శివ శంకర్ రాజు ఆధ్వర్యంలో పరిశుభ్రత పచ్చదనం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పేర్కొన్నారు. మెరుగైన పారిశుధ్యం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. చెత్త ఎక్కడ బడితే అక్కడ చెత్త వేయరాదన్నారు. డస్ట్ బిన్‌లో వేసి పంచాయితీ అదికారులకు, కార్మికులకు సహకరించాలని కోరారు.

### ఆలయంలో ఉచిత వైద్య సేవలు

**విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో భక్తులకు ప్రజలకు జాతీయ పదవ ఆయుర్వేద దినోత్సవము సందర్భంగా యాత్రికులకు భక్తులకు మఠం ప్రజలకు ఉచితంగా ఆయుర్వేద వైద్యాధికారి మహేష్ బాబు కలిసి ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆయుర్వేద వైద్య సేవలను భక్తులకు ప్రజలకు అందించారు. ఆలయ సిబ్బంది భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### భవాని దేవి అలంకారంలో దర్గా మాత

**విశాలాంధ్ర-రామాపురం:** మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీలోని శ్రీ దర్బారు సాయినగర్‌లో వెలసిన సమర్థ సద్గురు దర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలులో భాగంగా రెండో రోజు మంగళవారం భవాని దేవి అలంకారములో శ్రీ దుర్గా మాత ప్రజలకు దర్శనమిచ్చింది. ఉదయం మహాగణపతి పూజ. గంగా పూజ మృత్తిక పూజ. నవగ్రహ పూజ. కలిశ స్థాపన. సద్గురు దర్గా స్వామీజీ. సద్గురు దర్గా మాతాజీకి అభిషేకాలు అలంకరములు మహా మంగళహారతితో ముగించారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులు అందరికీ అన్నదానం నిర్వహించారు.

### పశువులకు ఉచిత చికిత్స శిబిరం

**విశాలాంధ్ర-లింగాల:** రామనూతలపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ, పశుగామీనా అభివృద్ధి సంస్థ పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించింది. ఈ సందర్భంగా 49లేగదూడలకు ఏలికపాముల మందు తాగించగా, 852 మంది రైతులకు మినరల్ బ్లాక్, ఎముకల పొడి, కాల్షియం టానిక్ అందజేశారు. 1000 గొర్రెలకు డీవార్మింగ్ మందులు, మినరల్ బ్లాక్, లివర్ టానిక్ పంపిణీ చేశారు. డాక్టర్ రవీంద్రరెడ్డి, డాక్టర్ శివరాత్రిరెడ్డి, డాక్టర్ మంగేష్, డాక్టర్ హరవిందర్ రెడ్డి, డాక్టర్ రఘు బాలకృష్ణ, డాక్టర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# పరిహా(సం)రం

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది మార్చి 22వ తేదీన సంబవించిన పెనుగాలులకు 567.99 హెక్టార్లు,669 మంది రైతులు దెబ్బతిన్నారు. అలాగే రెండో విడత ఏప్రిల్ 14వ తేదీన మరో సారి పెనుగాలులు విరుచుకుపడ్డాయి. దీంతో 246.13 హెక్టారల్లలో అరటిపంట దెబ్బతినింది. ఇందుకు 332 మంది రైతులకు కోలుకోలేని దెబ్బతిగిలింది. ఇక మూడో విడత అదే నెల 18వ తేదీన వీచిని ఈదురు గాలులకు 156.76 హెక్టార్లు, 252 మంది రైతులు, అలాగే నాల్గవ విడత తర్వాత నెల 12వ తేదీన71.53 హెక్టార్లు, 102 మంది రైతులు దెబ్బతిన్నారు. మొత్తం 1042.51హెక్టార్లు, 1355 మంది రైతులు దెబ్బతిన్నట్లు ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి వెల్లడించారు. లింగాల మండలంలో అత్యధికంగా అరటి తోటలు ధ్వంసమ య్యాయి. ఈ బీభత్సంలో 80నుంచి90శాతం అరటితోటలు నేలమట్టమయ్యాయి. పంట నష్టం జరిగిన సమయంలో అటు అధికార ఇటు ప్రతిపక్షపార్టీల నాయకులు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించారు. అదే సమయంలో హెక్టారుకు రూ.30వేలు చొప్పున పరిహారం చెల్లిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటన చేసింది. నెల లోపు పరిహారం అందిస్తామని కూడా ప్రభుత్వం హామీనిచ్చినట్లు రైతులు చెబుతున్నారు. నష్టం జరిగి ఆరు నెలలు పూర్తయినా పరిహారం అందకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రైతులకు పరిహారం చెల్లిస్తే కాస్త ఊరట లభిస్తుంది. ప్రస్తుతం చేతిలో చిల్లిగవ్వ కూడా లేని రైతులకు పరిహారం ఎంతో ఊతమిస్తుంది. ఈ విషయాన్ని అధికారపార్టీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందించేందుకు కృషి చేస్తారని ఆశిద్దాం.

## యుసిఐఎల్ సమస్యలను పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి

యురేనియం గనుల వల్ల పరిసర గ్రామాలు ప్రభావితం కాకుండా చూడాలన్నారు. యురేనియం ప్రాజెక్టు (టైలింగ్) వ్యర్థపదార్థాల నిల్వలు, స్టోరేజ్ సామర్థ్యం వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్,,యుసీఐఎల్ సూపర్డెంట్ నవీన్ రెడ్డి, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య, ఆర్అండ్‌బి డిఈ మాధవి, రెవెన్యూ అధికారులు, పర్యావరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఔషధాల దుష్ప్రభావాలపై జాగ్రత్త అవసరం

**విశాలాంధ్ర-కడప:** ప్రజల్లో ఔషధాల దుష్ప్రభావాలపై జాగ్రత్త ఎంతో అవసరమని కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జమున తెలియజేశారు. కడప ప్రభుత్వ వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగం వారు ఈనెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఫార్మక విజిలెన్స్ కార్యక్రమాన్ని వారం రోజులపాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కడప నగరంలోని రామిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, నర్సింగ్ కాలేజీ ఇతర విద్యాసంస్థల్లో ఔషధాల దుష్ప్రభావాల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. వారోత్సవాల్లో ముగింపు సందర్భంగా మంగళవారం కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి జమున ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎం ఫస్ట్ ఇయర్ పీజీ విద్యార్థి జయపతి, ఫార్మకాలజీ ఫస్ట్ ఇయర్ పిజి విద్యార్థిని శ్రీలలిత, నర్సింగ్ విద్యార్థిని పద్మావతిలు క్విజ్ పోటీలో విజయం సాధించి బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీ జమునతో పాటు, ఫార్మకాలజీ ఇన్చార్జ్ హెచ్ఓడి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మావతి, పీజీ విద్యార్థులు, వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సుగవాసికి శాసనసభలో మౌనం పాటించి నివాళులు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యన్న పాత్రుడు కి, ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కి, యువగళం రథసారధి విద్యాశాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ బాబు కి, మంత్రులకు, శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## గాయత్రీ దేవి అలంకారంలో సర్వమంగళ దేవి

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి:** మండల కేంద్రంలోని విశ్వభారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వ మంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సర్వమంగళా దేవి అమ్మవారిని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి శ్రీ గాయత్రీ దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నైవేద్యంగా కొబ్బరి పాయసంను సమర్పించారు. అనంతరం కుంకుమార్చనలు, మంగళహారతులు తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వ్యవస్థాప కులు ఓబులేశ్వరమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి, భుదేవమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కోడిపందాల ముద్దాయిలు అరెస్ట్

**విశాలాంధ్ర- రాయచోటి రూరల్:** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఉత్తర్వుల మేరకు రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.వి. చలపతి ఆధ్వర్యంలో ఎస్సైలు జహీర్, బాలకృష్ణ సిబ్బందితో దిగువ అబ్బవరం హరిజనవాడ సమీపంలో కోడిపందాలపై డ్రోన్ సహకారంతో దాడులు నిర్వహించి 12 మంది ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 25 వేల రూపాయలు నగదు 26 మోటర్ సైకిల్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. కొంతమంది పారిపోవడం జరిగింది వారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు సిఐ పేర్కొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె:** డాక్టర్ ఎస్.జియాఉల్లా ఆధ్వర్యంలో జిల్లా మలేరియా అధికారి ఆర్.రామచంద్ర రెడ్డి దేవాలంపల్లిలోని కస్తూరి రాజుగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య అధికారి డాక్టర్ ఎస్. జియాఉల్లా స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మధుమేహ పరీక్షలు, రక్త పోటు పరీక్షలు, శాంపిల్ కలెక్షన్, కిషోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహకల్పించారు. నూతన గర్భవతులను గుర్తించడం, 15 సంవత్సరాల నుండి 49 సంవత్సరాలలోపు ఉన్న మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. నోటి, గర్భసంచి, రొమ్ము క్యాన్సర్‌పై స్క్రీనింగ్ చేసి అవగాహన కల్పించారు. అలాగే జ్వరాల పైనా అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్తలకు ఎం.ఎల్.హెచ్.పి.లకు ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం జరపాలని ఆరోగ్య కార్యకర్తలు యంఎల్ హెచ్‌పిలకు దిశా నిర్దేశం చేశారు. ఆరోగ్య కార్యకర్తలు డైరీ ఎంఎఫ్2 రిజిస్టరు వారిని అడిగి తెలుసుకుని రిజిస్టర్‌లను క్రాస్ చెక్ చేశారు. వర్షాకాలం కనుక జూన్ మాసం నుండి డిసెంబర్ వరకు మలేరియా, చికెన్ గునియా లాంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. వెక్టార్ కంట్రోల్, ఫ్రైడే డ్రైడేల ను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ల్యాబ్ రికార్డ్స్ పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సబ్ యూనిట్ ఆఫీసర్ జి. జయరామయ్య, యంపిహెచ్ఈఓ దేవధానం, హెల్త్ సూపర్ వైజర్ మహ్మద్ బాషా, మణి, సరళదేవి, వై.రాజేంద్ర ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

**విశాలాంధ్ర-ఖాజీపేట:** అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని ఖాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ హెచ్చరించారు. మండల కేంద్రమైన ఖాజీపేటలో మంగళవారం మండల పరిధిలోని లాడ్జిలు, హోటల్స్ యజమానులను ఖాజీపేట పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సీఐ వంశీధర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వంశీధర్ మాట్లాడుతూ హోటల్స్, లాడ్జీలు, డాబాల నందు అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని హెచ్చరించారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే అటువంటి వారిపైనా చర్యలు తప్పని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డాబాలు, హోటళ్లు సమయపాలన ప్రకారం వ్యాపారాలు చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లాడ్జిలు, డాబా హోటల్స్ యజమానులు పాల్గొన్నారు.

చెన్నూరు శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు - విశాలాంధ్ర-చెన్నూరు

## స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-ముద్దనూరు: స్థానిక తహసీల్దా ర్ కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమునకు సొంతభవన నిర్మా ణం కోసం స్థలం కేటాయించాలని చైర్మెన్ రాజుల సురేంద్రనాథ్ రెడ్డి డిప్యూటీ తహసి ల్దారు వరదకిశోర్ రెడ్డికి వినతిపత్రం అం దించారు. డీటీతో మాట్లాడుతూ అద్దె భవ నంలో ఉందని సొంత భవన ఏర్పాటుకు సహకరించాలని కోరారు. డీటీ మాట్లాడు తూ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్తామ ని తెలిపారు. రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి మంగళవారం నిర్వహించిన మార్నింగ్ విజి ట్‌లో భాగంగా నార్త్ జోన్, సౌత్ జోన్ నం దు సందర్శించారు. ఈ సందర్భంగా కమీ షనర్ 39వ డివిజన్ అక్కయ్యపల్లి 01 సచి వాలయ పరిధి నందు సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ప్రజల దగ్గరికి వెళ్లి ప్రతిరోజు చెత్త సేకరణ చేస్తున్నారా లేదా కాలువలు సకాలంలో పూడికని తొలగిస్తు న్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పొడైన డ్రైనేజీ కలవాలని త్వరగా మరమ్మతు లు చేయించాలని సంబంధిత ఏఈని ఆదే శాలు ఇచ్చారు. కాలువలు తీసిన వెంటనే ప్రజలకి ఇబ్బంది లేకుండా తొలిగించాలని సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్‌కి ఆదేశాలు ఇచ్చారు. అనంతరం 32వ డివిజన్ నందు ఉన్న అమ్మవారిశాలని సందర్శించారు. దసరా ఉత్సవాలు ముగిసేవరకు అలాగే గుడి చుట్టూ ప్రక్కల ప్రాంగణం ఎల్లపుడు క్లీన్‌గా ఉంచుకోవాలని సానిటరీ సెక్రటరీకి హెచ్చరికలు జారీ చేసారు. ఈ సందర్భంగా కమీషనర్ సంధ్య సర్కిల్ నందు ఉన్న అన్నా క్యాంటీన్‌ని సందర్శించి భోజన నాణ్యతని అలాగే సిబ్బంది పని తీరు గురించి ఆరా తీశారు, ప్రతీ ఒక్కరికి భోజనం లోటు లేకుండా చూడాలని చెప్పారు.

## న్యూస్ రీల్

### ఎస్పీను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-వేంపల్లి: నూతన ఎస్పీ నచికేత్ విశ్వనాద్‌ను మంగళవారం ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు సాజిద్ హుసేన్, జిల్లా అధికా రప్రతినిధి డాక్టర్. బేరిలా శ్రీనివాసులు, కో -కన్వీనర్ దాదా పీర్ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లాలు మర్యాదపూర్వకంగా కలిసి నచికేత్‌ను సత్కరించారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో తమ వంతు సహకారం అందిస్తామని ఎస్పీకి విన్నవించినట్లు వాట ఈ సందర్భంగా వెల్లడించారు.

### ఆయింట్మెంట్ రాసినట్లుగా

### జీఎస్టీ: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: పావుకోడికి ముప్పావు మసాలా అన్నట్లు ఉంది జీఎస్టీ సంస్కరణలపై ప్ర ధాని మోడీ వైఖరి అని రాజ్యసభ మాజీ సభ్యులు తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. మంగ ళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5, 12, 18, 28గా నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని 5, 18 రెండు స్లాబులుగా చేసినందు వల్ల 345 వస్తువుల ధరలు భారీగా తగ్గుతాయని, దసరా, దీపావళి పండుగలు ముందుగానే వచ్చేసాయని ప్రధాని మోడీ ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలను ఊద ర గొట్టారన్నారు. 8 సంవత్సరాల తర్వాత నాలుగు స్లాబులను రెండు స్లాబులుగా కుదించి అది ఏదో ఘనకార్యం చేసినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరమన్నారు. మోడీ తానా అంటే చంద్రబాబు నాయుడు తందాన అనడం హాస్యాస్పదమన్నారు.

### మిద్దె కూలి ఆస్తి నష్టం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: గత కొన్ని రోజు లుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పురపాలక పరిధిలోని ఓం శాంతి వీధికి చెందిన ఓబుల్‌రెడికి చెందిన మిద్దె కూలి ఆస్తి నష్టం సంభవించింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో పెను ప్ర మాదం తప్పింది. ప్రభుత్వ పక్షాన పరిహా రం అందేలా చర్యలు తీసుకోవాలని ఓబుల్ రెడ్డి అధికారులను కోరారు. విషయం తెలు సుకున్న రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలా నికి వచ్చి నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా మండల తాహసిల్దార్ శోభన్ బాబు మాట్లాడుతూ నిబంధనల మేరకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

### నేడు విద్యుత్తు

### సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం మండల పరిధిలోని కుమ్మరపల్లి పంచాయ తీ సురక వాండ్ల పల్లె 132 కెవి సబ్ స్టేషన్ నందు రామాపురం మండలానికి వచ్చు 33 కె.వి. లైన్ బ్రేకర్ కొత్తది మారుస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలదని రామాపురం ట్రాన్స్కో ఏఈ. ట్రాన్స్ఫర్ శ్రీని వాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధ వారం ఉదయం 9గంటల నుంచి సాయం త్రం 3గంటల వరకు విద్యుత్ అంతరా యం ఉంటుందన్నారు. రామాపురం మం డల విద్యుత్ వినియోగదారులు అందరు. విద్యుత్ అధికారులకి, సిబ్బందిని సహకరిం చగలని ఆయన కోరారు.

## యూరియా అధికంగా వాడితే భూసారం తగ్గుతుంది

- సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: పంటల సాగు సమ యంలో రైతులు యూరియా అధిక మోతాదు లో వినియోగించడం ద్వారా భూసారం తగ్గు తుందని తద్వారా పంటలలో చీడపీడల సమ స్య అధికమవుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలిపారు. మం డల పరిధిలోని కలమల్ల గ్రామంలో గ్రామ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పంటల సాగు ఖర్చులు తగ్గుతాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సుజనకుమారి గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం: స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సరస్వతి పల్లె సొసైటీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ చెనిక్కాయలపల్లెలో మంగళవారం 33 చౌకదుకాణాల డీలర్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డ్ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి వికలాంగులు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడే వారికి వృద్ధులకు ఈనెల 26 నుంచి ఇంటి వద్దకు రేషన్ సరుకులు తీసుకుపోయి రేషన్ డీలర్లు పంపిణీ చేస్తారని ఆయన తెలియజేశారు. ఈ స్మార్ట్ కార్డు వల్ల ప్రతి లబ్ధిదారుడు ఒకటో తేదీ నుంచి నెల చివరి వరకు నిత్యవసర సరుకులు తీసుకెళ్లవచ్చుని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవదర్శన్ రెడ్డి సహదేవ రెడ్డి రామకృష్ణ గౌడ్ గణేష్ ప్రభాకర్ లక్ష్మయ్య రామాంజనేయులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఫీ రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర-కడప: పెండింగ్‌లో ఉన్నటు వంటి 6,400కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బ కాయిలను వెంటనే విడుదల చేయాలని కో రుతూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి, యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వ ర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో అడ్మినిస్ట్రే టివ్ ఆఫీసర్ (ఏవో) విజయ్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేం ద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ డిగ్రీ,ఇంజనీరింగ్,నర్సింగ్,బిఫార్మసి, అగ్రికల్చర్,పాలిటెక్నిక్ తదితర కళాశాలలలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 6,400 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముం దు విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పెండిం గ్ బకాయిలను విడుదల చేస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని, ఇంతవరకు పూర్తిస్థా యిలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయ కపోవడం బాధాకరం అన్నారు. కావున పెం డింగ్‌లో ఉన్న 6,400కోట్ల ఫీజు రీయింబర్స్మె ంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ నగర నాయకులు యశ్వంత్,సయ్యద్ బాషా, హుస్సేన్ వల్లి పాల్గొన్నారు.

## వైభవంగా దేవీ నవరాత్రులు మహోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం దేవీ శరన్నవరాత్రి మహోత్సవము దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయంమేనేజర్ పర్యవేక్షణలో దేవస్థానం ప్రత్యేకంగా ఈనెల 22వ తేదీ నుండి రెండో తేదీ వరకు అంగరంగా వైభవంగా దేవీ నవరాత్రి మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రత్యేక పూజలు అభిషేకాలు ప్రత్యేక కార్యక్రమాలతో పాటు పలు సాంస్కృతి కార్యక్రమాలను కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. భాగంగానే మంగళవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నెల కార్యక్రమాలతో పాటు ఈశ్వరి దేవి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు కార్యక్రమాలను ఏర్పాట్లు ఆలయ మఠాధిపతులు వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో రెండో తేదీ వరకు ప్రత్యేక పూజలు కార్యక్రమాలను అందించడం జరిగిందని వారు తెలిపారు అందులో భాగంగానే బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు దివంగత మఠాధిపతులు కుమారుడు వెంకటాద్రి స్వామి భద్రయ్య స్వామి వారి ఈశ్వరిదేవి మఠాధిపతులు వీర శివకుమార్ స్వామి తో కలిసి పూజల పాల్గొన్నారు ఆలయ వేద పండితులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోమన్నూతలలో "స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్"

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని కోమ నూతల హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో శుక్రవారం "స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ గౌతమి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి గ్రామ ప్రజలు విశేషంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిపి, ఆర్‌బిఎస్, హెచ్‌బి వంటి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. 18 నుండి 60 సంవత్సరాల వయస్సు గల వారికి ప్రధానమంత్రి జనఆరోగ్య యోజన కార్డులు జెనరేట్ చేయగా, 70ఏళ్ల పైబడిన వారికి ఈ-కేవైసీ నమోదు చేశారు. అలాగే అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న కుమార్,వైద్య సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్ స్టాఫ్, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర-చెన్నూరు: మేజర్ గ్రామ పంచా యతీ అయినా చెన్నూరును పరిశుభ్రమైన మో డల్ గ్రామపంచాయతీగా దిద్దుదామని డిప్యూ టీ ఎంపీడీవో సురేష్ బాబు పేర్కొన్నారు. మం గళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావే శాన్ని ఏర్పాటు చేశారు. సురేష్ బాబు మాటా డుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్టోబర్ రెండవ తేదీ నాటికి చెన్నూరును పరిశుభ్రమైన పంచాయతీగా తీర్చిదిద్దాలన్న ఆదేశాల మేరకు డ్వాక్రా సంఘాలు, సచివాలయ సిబ్బంది, ఉ పాధి హామీ సిబ్బందితో కలసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అందర్నీ గ్రూపులుగా ఏర్పా టుచేసి వార్డుల ప్రకారం బాధ్యతలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్కడ చెత్తను వేయకుండా, మురికి నీరు రోడ్లమీదకు వదలకుండా పరిశు భ్రమైన గ్రామపంచాయతీగా తయారు చేద్దాం అని, అదేవిధంగా ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రలకు అందజేయాలని తెలిపారు. అలాగే వచ్చిన ప్రతి ఒక్కరికి అవగాహన వచ్చే విధంగా పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిం ది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సచివాలయ కార్యదర్శి శివశంకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## చినుకు రాలితే బురద గుంటలే

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పట్టణం లోని గాంధీ బొమ్మ సర్కిల్లో మహాత్ముని వి గ్రహం కింద రోడ్డంతా వర్షపు నీరుతో నాలు గు రోజుల నుండి నిండిపోయి ప్రజలకు ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తుంది. అంతేగాక దసరా ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని భక్తులు ప్రతి ఒక్కరూ ఆ రహదారి గుండా అ మ్మవారి గుడికి వెళ్లవలసి ఉంది. ఈ పరిస్థి తులలో ప్రజలు అమ్మవారిశాలకు వెళ్లడానికి ఎన్నో ఇబ్బందులు పడవలసివస్తుంది. ఇప్పట కైనా సంబంధిత అధికారులు, పంచాయతీ సి బ్బంది చొరవ తీసుకుని సమస్యను పరిష్కరిం చవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ఆర్పి సేవా సంస్థ అధ్యక్షులు ప్రదీప్‌కు నీఫా అవార్డు

విశాలాంధ్ర-కడప రూరల్ : స్వచ్ఛంద సేవలో అత్యున్నత ప్రతిభను చాటిన ఏపీ యువకుడు దాసరి ప్రదీప్ కుమార్‌కు రాష్ట్ర అవార్డు దక్కింది. మంగళవారం ఢిల్లీలోని భారత్ మండపంలో నిఫా వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రీత్ పాల్ సింగ్ పన్ను,రష్యా ఆర్ట్స్ అండ్ కల్చరల్ ప్రతినిధి మంగళ్ దూబె, జపాన్ ఎడ్యుకేషనల్ ప్రతినిధి మయాసు టనక చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. "నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ అండ్ ఆక్టివిస్ట్స్" సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్పి సేవా సంస్థ వ్యవస్థాపకుడిగా దాసరి ప్రదీప్ కుమార్ కడప జిల్లాలో విశేష సేవలందిస్తున్నారు. ప్రత్యేకించి వృద్ధాశ్రమంలో ఉన్న ముసలివారి కోసం,వారి ఆరోగ్యం కోసం 2014 నుండి గణనీయమైన కృషి చేస్తున్నారు. రక్తం అవసరమైన, అత్యవసర రోగులకు మద్దతుగా స్వచ్ఛందంగా 36 సార్లు రక్తదానం చేశారు. ఆత్మహత్యల నివారణ, మాదకద్రవ్యాల దుర్వినియోగం, బాలికా విద్య వంటి అంశాలపై వివిధ ఆరోగ్య, సామాజిక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలను ప్రోత్సహించడంలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రచారాలను నిర్వహించడంలో చురుగ్గా పాల్గొంటున్నారు ప్రస్తుతం ప్రదీప్ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కడప నగర అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. దాసరి ప్రదీప్ కుమార్ సేవలకు రాష్ట్ర అవార్డు దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే మాధవిరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలను విమర్శిస్తే ఖబడ్దార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస గురించి ఒక్క మాట మాట్లాడినా ఉపేక్షించమని, కార్పొరేటర్లు మండిపడ్డారు. మంగళవారం వైయస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, కే. సూర్యనారాయణ, జఫ్రుల్ల, నాయ కులు సుదర్శన్ రెడ్డి, అండ్లూరి బాలకృష్ణారెడ్డి, చల్లా రాజశేఖర్, రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ డివిజన్ నాయకుడి స్థాయి కూడా కానీ కృష్ణారెడ్డికి విశ్వాసం కూడా మరిచిపోయి ఎమ్మెల్యే మాధవిరెడ్డి. టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో చిల్లర గ్యాంగ్‌ను వెంటబెట్టుకుని గాంధీపై అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటన్నారు. కడప నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తల రక్తం తాగి, చిన్న పనులకు కూడా వారి దగ్గర నుంచి కమిషన్లు దండుకున్న ఘనత కృష్ణారెడ్డికే దక్కుతుందన్నారు. కడప నగర అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే మాధవరెడ్డిపై నమ్మకంతో పార్టీలో చేరామని ఎటువంటి కాంట్రాక్టు పనులు, పదవులు ఆశించి చేరలేదన్నారు. కృష్ణారెడ్డి అంత అవినీతిపరుడు మరొకరు లేరని, సొంత బావ ఆస్తిని కూడా అన్యాయంగా చేసుకుని కబ్జా చేశారన్నారు. ప్రకాష్ నగర్‌లో 25 సెంట్లు, దేవుని కడపలో 15 సెంట్లు, చౌక దుకాణపు డీలర్ల దగ్గర దందా చేసి లక్షలు సంపాదించుకున్నారని ఆరోపించారు. పుట్లంపల్లి, దేవుని కడప చెరువులలో అక్రమంగా మట్టి తరలించి దందా సాగించారన్నారు. పోలీస్ స్టేషన్లలో పంచాయతీలు చేసి తెలుగుదేశం కార్యకర్తల నుంచి కూడా డబ్బులు తీసుకున్నారన్నారు. ఎగ్జిబిషన్ టెండర్ లో కూడా బినామీ టెండర్ వేసి డబ్బులు దోచుకున్నారన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిల దగ్గర అత్యంత లబ్ధి పొందిన ఆయన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి మాట్లాడితే బాగుంటుందన్నారు. త్వరలో కృష్ణారెడ్డి ముక్కు నేలకు రాసే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సంబేపల్లె:కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని మోటకట్ల శివాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎన్.సుబ్రహ్మణ్యం(60) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు మోటకట్ల గ్రామం రోడ్డువారిపల్లి ఎస్టీ కాలనీకి చెందిన సుబ్రహ్మణ్యం తన ద్విచక్ర వాహనంలో శివాలయం నుండి ఇంటికి వెళ్తుతుండగా రాయచోటి నుండి పీలేరు వైపు వెళుతున్న బొలెరో పికప్ వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కొరకు తిరుపతికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ బాదుల్లా తెలిపారు.

## నూతన ఎస్పీని కలిసిన అంజాద్ భాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ఆర్ కడప జిల్లాకు ఇటీవల ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన షెల్కే నచికేత్ విశ్వనాథ్‌ని మంగళవారం కడప నగరంలోని డిపిఓలో మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాషా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, కడప నగర మేయర్ కే.సురేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. కడప నగరంలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలపై ఎస్పీతో చర్చించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, మాజీ టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పోలీస్ సునీల్ కుమార్, జిల్లా ఈస్ట్ సోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు షఫీ, ఉపాధ్యక్షుడు దాసరి శివ ప్రసాద్, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, ఫయాజ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుపై అసెంబ్లీలో చర్చించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుపై అసెంబ్లీలో చర్చించాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. మంగళవారం కడప నగరంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడప నగరంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. నాగ సుబ్బారెడ్డి, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ఉద్ది. మద్దిలేటి. ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి. బాదుల్లా, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.రామాంజనేయులు, లింగన్న ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల పెండింగ్‌లో ఉన్న క్లైములకు తక్షణమే నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి స్పష్టమైన ప్రకటన చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. గత వైసిపి ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కార్మికుల కోసం ఏర్పాటైన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ 2019లో జీఓ నెం.1214 జారీ చేయడం వల్లే వేలాది క్లైమ్ లు పెండింగ్‌లోకి వెళ్లాయని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46 వేలకుపైగా పెండింగ్ క్లెయిమ్లు వెంటనే క్లియర్ చేయాలని, లేనిపక్షంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాసాలను ముట్టడించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికుల గురించి చర్చించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు.

## రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ- బాబు రెడ్డి

విశాలాంధ్ర - పీలేరు: పీలేరు పట్టణం కట్టకాల్వ వీధిలోని14వ నెంబర్ డీలర్ సలీం రేషన్ షాపు ఆవరణలో రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డిమాట్లాడుతూ ఎలాంటి రాజకీయ నాయకుల ఫోటోలు ముద్రణ లేకుండా ఏటీఎం తరహాలో ఉండే స్మార్ట్ రేషన్ కార్డులు ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ సభ్యుల ఫోటో, క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపారు. సిఎస్‌డిటి సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2025 జూన్ 30 వరకు అప్రూవల్ అయిన రేషన్ కార్డులు పీలేరు మండలంలో 21,009 రేషన్ కార్డులు మంజూరు కావడంతో మండలంలో ఉన్న 56 షాపులకు ఇవ్వడం జరిగిందని దాని ప్రకారం కార్డుదారులు తమ గ్రామ సమీపంలో ఉన్న రేషన్ షాపుల్లో తీసుకోవాలన్నారు. అలాగే 2025 డిసెంబర్ తర్వాత అప్రూవల్ అయిన రేషన్ కార్డులు మిగతా వారికి అందజేస్తామని తెలిపారు. తమ పరిధిలో ఉన్న రేషన్ షాపుల్లో ఎలాంటి సమస్యలు లేకుండా వినియోగదారులు స్మార్ట్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఏఎంసి చైర్మన్ పురం రామ్మూర్తి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా సహాయపడతాయని లబ్దిదారుల వివరాలు సురక్షితంగా ఉండడంతో పాటు ప్రభుత్వాధికారులు ద్వారా లబ్దిదారులకు సులభంగా గుర్తించి పథకాలలో అమలను పారదర్శకతను తీసుకు రావచ్చునని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టిసి డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, ఆర్టీసీ ఎన్ఎంయు పీలేరు ఆర్టిసి డిపో గౌరవ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల. రెడ్డిపరెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ రామకృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు షామియాన జయన్న, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి, ఫైరోజ్, మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ పీర్, సలీం, ఎన్టీఆర్ నఫీస్, మైనార్టీ నాయకులు అత్తార్ చాంద్ బాషా, కాజా, హర్షద్ రెడ్డి ముని, స్థానిక లబ్దిదారులు పాల్గొన్నారు.

## కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగళవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం కనుమ అమ్మవారి రథాన్ని భక్తులచే రథోత్సవంను నిర్వహించాము,దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఆలయ అర్చకులు, మిథున్, సిబ్బంది చిన్న సుబ్బారాయుడు,నాగలింగాచారి,భక్తులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ క్యాడెట్స్ సెలెక్షన్స్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (యన్.సి.సి) క్యాడెట్స్ సెలెక్షన్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు నిర్వహించి ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. చిత్తూర్ 35 ఆంధ్ర బెటాలియన్ నుంచి నాయక్ సుబేదర్-వేత్రయాన్.వి, హవల్దార్ బాలేంద్ర సింగ్, పర్మనెంట్ ఇన్స్ట్రక్టర్స్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయని తెలిపారు. ఇందుకు సుమారు 100 మందికి పైగా విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరైనట్లు, ఇందులో దేహ దారుఢ్య పరీక్షలు, పరుగు పందాలు నిర్వహించి 37 మందిని ఎంపిక చేశారు. అందులో 12 మంది బాలికలు 25 మంది బాలురు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ ఎంపికలకు సహాయ సహకారాలు అందించిన చిత్తూర్ 35 - ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యెన్.వి మోనిష్, లెఫ్టినెంట్ కల్నల్ పి. లోగనాథంలకు మిట్స్ యూనివర్సిటీ యన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ యన్.నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన క్యాడెట్స్ ను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్, యెన్. ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ: గాంధీనాయుడు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీనాయుడు పేర్కొన్నారు. అందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తారు ఆందోళన చెందవద్దన్నారు. మంగళవారం పుల్లంపేట మండలంలోని బావికాడపల్లి గ్రామంలో సంజీవ్ గాంధీనాయుడు, చవన అంజి, డీలర్లు కలసి లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు.

## గాయత్రీ దేవి అలంకారంలో ఇరుగులమ్మ

విశాలాంధ్ర-గాలివీడు : దేవీ నవరాత్రుల్లో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని గోవనపల్లె గ్రామం పూజారివాండ్లపల్లెలో వెలసిన ఇరుగులమ్మ తల్లి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వేదపండితులు నాగఫణి కిషోర్ శర్మ మాట్లాడుతూ ఆదిశంకరాచార్యులు ఆరాధించిన గాయత్రీ దేవిని దర్శించినంత మాత్రానే మనసు పులకితమౌతుందన్నారు. దైవ శక్తులకే మూలాధారం అయినటువంటి శ్రీ గాయత్రీ మాతను ధ్యానిస్తూ,ఆమె స్వర్ణ మంగళ స్వరూపాన్ని దర్శించుకునే భక్తుల ఇంట సిరి సంపదలకు లోటు కలుగనీయదని వ్యాఖ్యానించారు.

# కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించేలా అసెంబ్లీలో చర్చించాలి - ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించేలా అసెంబ్లీలో చర్చించాలని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎం గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటియుసి కార్యాలయంలో పాండురంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా వదిలేసిందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లైములను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల సంక్షేమ బోర్డుకు కోటి రూపాయలు కేటాయిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలలైనా పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో మల్లిఖార్జున, నరసింహులు, భాస్కర్, హరి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర- మదనపల్లె :తల్లి మందలించడంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు.వేంపల్లికు చెందిన హిమగిరి ఇంటర్ వరకు చదివి, ప్రస్తుతం మెకానిక్ గా పనికి వెళ్తున్నాడు. గత కొంతకాలంగా పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండడంతో తల్లి మందలించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ఓటర్ జాబితాపై బిఎల్ఓలతో సమావేశం

విశాలాంధ్ర-సంబేపల్లె:ఓటర్ జాబితాలో ఓటర్ల గుర్తింపుపై బిఎల్ఓలతో సమావేశం నిర్వహించినట్లు తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బిఎల్ఓల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 ఓటర్ జాబితా, 2025 ఓటర్ జాబితాలోని ఓటర్లను నిక్కచ్చిగా గుర్తించాలని బిఎల్వోలకు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన బూతులవారీగా వారు చేపట్టాల్సిన పలు అంశాలపై తెలియజేశారు. మండల వ్యాప్తంగా పక్కాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ హుస్సేన్ సాహెబ్, ఆర్ఐ శ్రీనివాసులు నాయక్, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## షంషుద్దీన్‌ను పరామర్శించిన టిడిపి జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :నగరంలోని అరుణాచల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 30వ డివిజన్ ఇన్‌చార్జ్ జియావుద్దీన్ తండ్రి. శంషుద్దీన్‌ను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాసరెడ్డి మంగళవారం పరామర్శించారు. అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనకు ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, శంషుద్దీన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శలో నాయకులు రెడ్డయ్య యాదవ్, శివారెడ్డి, జియావుద్దీన్, మనోజ్, జహీర్, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 24 "పూనా ఒప్పంద దుర్దినం"

విశాలాంధ్ర-మదనపల్లె: బాబాసాహెబ్ అంబేడ్కర్ రక్త మాంసాలను ఎరగాపెటి, బ్రిటిష్ వారితో పోరాడి సాధించిన "కమ్యూనల్ అవార్డు"ను హరించిన "పూనా ఒప్పంద దుర్దినం" సెప్టెంబర్ 24. అని, ఈసందర్భంగా విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ), భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా నిర్వహిస్తున్న, రాజ్యాంగం - రాజకీయ హక్కులు - ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు" అవగాహన సదస్సుకు వీసీకే, బాస్ నాయకులతో పాటు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని బాస్ అధినేత పీటీయం శివప్రసాద్ పిలుపునిచ్చారు. 1919 నుండి 1932 రౌండ్ టేబుల్ సమావేశాల వరకూ అంబేడ్కర్ అలుపెరుగని పోరాటం చేసి, క్రింది కులాలకు రాజకీయ హక్కులు సాధించిన "కమ్యూనల్ అవార్డు"ను వ్యతిరేకిస్తూ పూణేలోని ఎర్రవాడ జైల్లో గాంధీ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. "పూనా ఒప్పంద దుర్దినం"గా జరుపుకోవడం జరుగుతోందని తెలియజేశారు.బుధవారం స్థానిక కదిరి రోడ్డులోని, సూర్య టవర్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఒక్కరోజు శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.

## ప్రజా సంక్షేమానికి స్మార్ట్ రేషన్ కార్డులు

విశాలాంధ్ర-గాలివీడు : రాష్ట్ర ప్రభుత్వం సులభ తరంగా సాంకేతిక పరిజ్ఞానంతో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు అందజేస్తోందని సర్పంచ్ పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూలికుంట గ్రామంలోని 3, 4, 5 ప్రభుత్వ చౌక దుకాణాల పరిధిలో కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల అమలును ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, యువగళం సాయి ప్రసాద్ రెడ్డి, ఎఫ్ పీ షాప్ డీలర్లు రెడ్డెప్ప రెడ్డి, టోపీవలి సాబ్, గోపాలయ్య, ఎఫ్‌పి మహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వ సర్వే వేగవంతం చేయండి

విశాలాంధ్ర-రామసముద్రం : గ్రామ గ్రామపంచాయతీల లో స్వామి త్వ సర్వే వేగవంతం చేయాలనిఈ ఓపిఆర్డి గఫూర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు మంగళవారం మండలంలోని కేసి పల్లి పంచాయతీ ఏం బాడీ గ్రామంలో ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త సేకరణ పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త ప్రతిరోజు పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ గ్రామానికి వసున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వర్షం వలన గుంతల్లో నీళ్లు నిలిచి ఉంటే వాటిని తొలగించాలని పంచాయతీ కార్యదర్శి సూచనలు ఇచ్చారు. గ్రామ పంచాయతీలో పైప్ లైన్ లీకేజీ ఉంటే వెంటనే దానిని సంబంధించిన విడి పరికరాలను తెచ్చి లీకేజీ లేకుండా అరికట్టాలని పేర్కొన్నారు.గ్రామంలో ప్రతిరోజు మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించవలెనని అలాగే 15 రోజులు ఒక్కసారి మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు ఇంటి పన్నులు నూటికి నూరు శాతం వసూలు చేసి ఆన్లైన్లో జమ చేయాలని చెప్పారు కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడే డీ.జే అమ్యూజ్ మెంట్స్ వారి టైటానిక్ షిప్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర -మదనపల్లె: పెద్ద పెద్ద పట్టణాలకే పరిమితమైన టైటానిక్ షిప్ ఎగ్జిబిషన్ మరియు మ్యూజియం మదనపల్లె లోని టిప్పుసుల్తాన్ గ్రౌండ్, కదిరి రోడ్ నందు నేడు సాయంత్రం 6 ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారం తో ,డీ.జే.అమ్యూజ్ మెంట్ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్ లోనే మదనపల్లె పట్టణం లో మొట్టమొదటి సారిగా డీ.జే.అమ్యూజ్ మెంట్ వారి టైటానిక్ షిప్ ఎగ్జిబిషన్ మరియు మ్యూజియం నుగురువారం ప్రారంభం చేస్తున్నారు. ఇందులో అతి పెద్ద డైన జంబో కొలంబస్, అతిపెద్ద జాయింట్ వీల్ , టోరా టోరా, రోలర్ , డ్రాగన్ ట్రైన్, దెయ్యాలు గుహ ప్రత్యేక ఆకర్షణ ఎగ్జిబిషన్ లో గృహ అవసరాలకు సంబంధించిన అన్నిరకముల వస్తువులు లభించును.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టైటానిక్ షిప్ ఎగ్జిబిషన్ ను సందర్శించండి, సెప్టెంబర్ 24 వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం?ఎగ్జిబిషన్ సమయం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10-30 నిమిషాల వరకు ఉంటుందని తెలిపారు.

# వర్షాలతో డ్రైనేజీల్లో నీళ్లు నిలవకుండా చూడాలి

## ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదా గిరి రమేష్ సూచన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వర్షం వల్ల డ్రైనేజీ వ్యవస్థలో నీళ్లు నిలబడి ఉండడం వలన చెత్త పేరుకుపోయి కాలువలు నిండి రోడ్లపైకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదా గిరి రమేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నగర పర్యటనలో భాగంగా నార్త్ జోన్ లో క్లాప్ ఆటోల ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించానని తెలిపారు. అనంతరం వెస్ట్ జోన్‌లోని అలంకానిపల్లె దస్తగిరి పేట లో డ్రైనేజీ వ్యవస్థ కాలువలు నిండి ఉండడం చూసి వాటిని శుభ్రం చేయాలని ఖాళీ ప్రదేశాల్లో ఉన్న నీళ్లను తొలగించి నిలిచి ఉన్న నీళ్లలో ఆయిల్ బాల్స్ వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చానని తెలిపారు. మలేరియా అధికారులకు నగరంలో ఉన్న అన్ని ప్రాంతాలకు సకాలంలో ఫాగింగ్ దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలని ఆదేశాలు అందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగసుబ్బయ్య, పూజిత్ రెడ్డి, చలపతి, సెక్రటరీలు సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరులో డాగ్ బాంబు స్క్వాడ్ తనిఖీలు

**విశాలాంధ్ర-పీలేరు:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పీలేరు పట్టణంలో అనునిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలో పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో డాగ్, బాంబు స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా పీలేరు పట్టణంలోని రైల్వే స్టేషన్,ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, నాలుగు రోడ్ల కూడలి వంటి ముఖ్యమైన ప్రాంతాలలో పోలీ సులను నిఘాను ముమ్మరంగా ఉంచామనిసీఐ. యుగంధర్ తెలిపారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలను అరికట్ట డంతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు చర్యలు చేపట్టమాని పోలీ సులు తెలిపారు.

## పారదర్శకంగా రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణి

**విశాలాంధ్ర-పీలేరు:** పారదర్శకతగా కూటమి ప్రభుత్వంరేషన్ స్మార్ట్ కార్డుల పంపిణి చేసినట్లు పీలేరు మండలం వేపులభైలు పంచాయతీ టీడీపీ నాయకులు తెలిపారు. మంగళవారం చెరుకు వారిపల్లిలో కొత్తగా వచ్చిన రేషన్ కార్డులను పంపిణి చేశారు. సున్నితమైన సమాచారాన్ని సురక్షితంగా నిల్వ చేసే విధంగా తద్వారా ప్రభుత్వ పథకాలు అమలు దిశగా మరింత సమర్థవం తంగా అందించడానికి వారు లబ్ధిదారులకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వేపులభైలు టీడీపీ నేతలు, కార్యకర్తలు.పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం చర్యలను ముమ్మరం చేయండి- సర్పంచ్

**విశాలాంధ్ర-పీలేరు:**పారిశుద్ధ్యం చర్యలను ముమ్మరం చేయాలని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు. మంగళ˘వారం పంచాయతీ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబల కుండా పారిశుద్ధ్యం చర్యలను ముమ్మరం చేయాలని, ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచిం చారు. అలాగే క్రమం తప్పకుండా తాగునీరు సరఫరా చేయాలని, ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలనిసూచించాని తెలిపారు.

## అసెంబ్లీ ప్యానల్ స్పీకర్లుగా ఎమ్మెల్యేలు వరద, డా.సుధ

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:**ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధను అసెంబ్లీ ప్యానల్ స్పీకర్లుగా నియమించారు. కడప జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యే ప్యానల్ స్పీకర్లుగా గౌరవ హెూదా లభించింది. ఈ మేరకు అసెంబ్లీలో డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఈ మేరకు ప్రకటన చేశారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ సభకు అందుబాటులో లేనప్పుడు వీళ్లు స్పీకర్ స్థానంలో ఉండి అసెంబ్లీని నడిపిస్తారు.

## అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం రాజ్యాంగ విరుద్ధం-రాచమల్లు

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు అధికారిక కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమారుడు నంద్యాల కొండారెడ్డి పాల్గొనడం రాజ్యాంగ విరుద్ధం అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే బదులు ఆయన కుమారుడు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం ఏమిటని ప్రశ్నించారు. అందుకు కొండారెడ్డి తాను ఏ కార్యక్రమంలో అయినా పాల్గొంటానని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని బట్టి చూస్తే ప్రజాతీర్పు పట్ల గౌరవం లేదన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది ఎమ్మెల్యేగా వరదరాజుల రెడ్డిని, ఎమ్మెల్యే అధికారిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చు అన్నారు. తండ్రి బదులు తాను పాల్గొంటాననడం అధికారులు సైతం కొండా రెడ్డిని ఆహ్వానించడం సరైంది కాదన్నారు. మా బావమరిది బంగారు రెడ్డి మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయినా తన పరిధి దాటి ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనలేదని గుర్తు చేశారు. వారు తప్పు చేస్తే ఎదుటి పట్ల తప్పుడు మాట్లాడటం టీడీపీ నాయకులకు చెల్లుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ శేఖర్‌యాదవ్, వరికూటి ఓబుల్‌రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, మన్నే సత్యం, జంగమయ్య, గరిశపాటి లక్ష్మిదేవి, రాగులశాంతి తదితరులు పాల్గొన్నారు.

## కట్టా సీతయ్య కుటుంబానికి అండ-టిడిపి

**విశాలాంధ్ర - రైల్వే కోడూరు :** నియోజక వర్గం చిట్వేల్ మండలంలోని మల్లెంపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా సీతయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటీన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాధనాయుడు మల్లెంపల్లి గ్రామానికి వెళ్ళి సీతయ్య మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.మృతుని కుటుంబానికి అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగిరిపాడు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కస్తూరి రవీంద్రనాథ్,రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యదర్శి కస్తూరి శ్రీధర్, సాంబయ్య, హరి, నాగేశ్వర తదితరులు పాల్గొని పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం

**విశాలాంధ్ర - నందలూరు :** మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో మంగళవారం 20వ విడత సామాజిక తనిఖీకి సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మురళి మాట్లాడుతూ 14 పంచాయతీలకు సంబంధించిన రికార్డు వివరాలను చర్చించి తీసుకున్నారు. అలాగే ఆడిట్ సిబ్బంది గ్రామంలోకి వెళ్లగానే సర్పంచ్ ఇతర ప్రజా ప్రతినిధులను కలిసి ఆడిట్ ప్రారంభించవలసినదిగా తెలియజేశారు. అలాగే ప్రతి గ్రామసభలో జరిగినటువంటి ఆడిట్ పైన గ్రామసభ నిర్వహిస్తారు. ఈ గ్రామసభకు సర్పంచ్ సెక్రటరీలు తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేశారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాను కలిసిన ఎమ్మెల్యే వరద

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ప్రొద్దుటూరు నియోజక వర్గంలో టీడీపీ బలోపేతానికి, గెలుపుకోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. అలాగే వారికి పార్టీ పదవులు కేటాయించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును విజ్ఞప్తి చేశారు.

## మీనాక్షిదేవిగా శ్రీ లక్ష్మీకామేశ్వరి అమ్మవారు

**విశాలాంధ్ర-వాల్మీకిపురం:**దసరా నవరాత్రి ఉత్సవాలలో రెండువరోజు మంగళవారం స్థానిక శ్రీ లక్ష్మి కామేశ్వరి దేవి మీనాక్షి దేవిగా దర్శన మిచ్చారు. గంగాభవాని అమ్మవారు, గండబోయపనల్లెలోని శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవార్లు గాయిత్రీ దేవిగా ముస్తాబై భక్తులను అలరించారు. నవరాత్రుల సందర్భంగా రంగురంగుల విద్యుత్తు దీపాలంకరణలతో ఆలయాలను ముస్తాభు చేశారు. ఈ కార్యక్రమంంలో ఆలయాల ధర్మకర్త మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రూ.54 కోట్లతో పెన్నా నదిపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు

**విశాలాంధ్ర-సిద్దవటం :** మాచుపల్లి ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై నూతన వంతెన నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి రూ.54 కోట్లతో ప్రతిపాదనలు పంపు తున్నట్లు ఆర్‌అండ్‌బి ఏఈ రామాంజనేయులు తెలిపారు. సిద్ధవటం మండలం లోని మాచుపల్లి పెన్నా నది వద్ద మంగళవారం ఆర్ అండ్ బి ఏ ఈ రామాం జనేయులు మాట్లాడుతూ వంతెన నిర్మాణంపనుల కొరకై రాష్ట్ర ప్రభుత్వానికి 54 కోట్లతో ప్రతిపాదనలు పంపుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1న రాజంపేట పర్యటన సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ కొరకై మాచుపల్లి గ్రామ నివాసి మల్లు వెంకట సుబ్బారెడ్డి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో ఉన్నత అధికారులు ఆదేశాలతో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వానికి 54, కోట్లతో ప్రతిపాదన పంపుతున్నామని తెలిపారు. టిడిపి నేత మల్లు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ సిద్ధవటం మండల ప్రజల చిరకాలకోరిక నెరవేర్చమని ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆగస్టు 1న గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి అర్జీ ఇచ్చిన 23 రోజులకు అధికారులను పంపించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల ప్రజలకు చెప్పిన వాగ్దానం త్వరలో అమలైతుందని సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లు చిన్న పిచ్చిరెడ్డి, అన్నా రెడ్డి ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరు భాష్యం పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

**విశాలాంధ్ర-పీలేరు:**పుంగనూరు భాష్యం పాఠశాల విద్యార్థిని సాత్విక నాగశ్రీకి న్యాయం చేయాలని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో స్థానిక పీలేరు గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ హెూమ్ వర్క్ చేయలేదనే కారణంతో విద్యార్థిని తలకు గాయాలు చేసిన ఉపాధ్యాయుడు, హెచ్‌ఎంను వెంటనే అరెస్ట్ చేసి, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సాత్విక నాగశ్రీ తల్లి ఒంటరి మహిళ అని ఆమెకు ఆర్థికంగా ఎటువంటి స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం, విద్యాశాఖ మరింత బాధ్యతగా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో జరిగిన సంఘటనపై ఆయన స్పందించాలని సాత్విక కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.ఇంత పెద్ద ఘటన జరిగినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోని చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్. యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, లోకేష్, యశ్వంత్, రాజేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలనపై రాష్ట్ర స్థాయి క్యాంపెయిన్

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ఆంధ్రప్రదేష్ హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణ మండలి, కడప జిల్లా హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "ఐఈసీ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్‌కేఎస్సీ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ పీఓ షరీఫ్, లెక్చరర్స్ రెడ్డి లక్ష్మి, శిరీష, సంధ్యా, పవన్ కుమార్ రెడ్డి, విధ్యార్థులు, ఎస్ఐఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ పి.నరేష్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య కరమైన జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం, అలవాట్లు, రక్తదానం, సోషల్ మీడియా మోసాల గురించి తెలిపారు. అలాగే హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే అంటు వ్యాధుల గురించిన సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహణ పెంపొందించేందుకు 2నెలల పాటు నాకో నేతృత్వంలో రాష్ట్ర స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని అంతర్జాతీయ యువజన దినోత్సవం సంధర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్థులు చట్టం దృష్టిలో అందరూ సమానం అని వారికి 2017 సవర్ణ చట్టం అండగా ఉంటుందని తెలియజేశారు. హెచ్.ఐ.వి ఎయిడ్స్ నిర్మూళణలో హెచ్ఐవి బాధితులకు అందించే సేవలు ఎంతో ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ప్రతి ఒక్కరూ వారి స్టేటస్ తెలుసు కోవచ్చున్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచి ప్రభుత్వం అందించే సేవలను వాటి ప్రాధాన్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఉమా మహేవ్వరి, వంశీ పాల్గొన్నారు.

## సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు - కడప డిఈఓ

**విశాలాంధ్ర-సిద్దవటం :** దసరా సెలవుల్లో ప్రైవేటు విద్యాసంస్థలు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవని కడప డిఈఓ శంషుద్దీన్ హెచ్చరించారు. ప్రైవేట్ యాజమాన్యాలు ప్రత్యేక తరగతులు, ట్యూషన్ల పేరుతో క్లాస్సులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందేనన్నారు.

## గాయత్రి దేవి అలంకరణలో శ్రీ కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల కేంద్రం లోని వైశ్యాబజార్‌లో దసరా ఉత్సవాలలో భాగంగా దేవి శరన్నవరాత్రి అలంకారణ ఉత్సవాలు మంగళవారం గాయత్రి దేవి అలంకరణలో రెడవరోజు అత్యంత వైభ వంగా పూజలు నిర్వహించారు.ఈ క్రమం లోనే దేవస్థానం.నవరాత్రులలో భాగంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు ప్రతి రోజు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్స్ అందజేత

విశాలాంధ్ర-వాల్మీకిపురం: స్థానిక తహ సీల్దార్ కార్యాలయంలో మంగళవారం చౌక దుఖాణ డీలర్లకు ప్రభుత్వం నుంచి వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను రెవెన్యూ అధికా రులు అంద జేశారు. వాల్మీకిపురం మండల వ్యాప్తంగా 45 ప్రభుత్వ చౌక దుఖాణాలు ఉండగా, నీటి పరిధిలో దాదాపు 11,643 వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. స్మార్టు కార్డుల ద్వారా సరుకులను అందించే విధంగా చర్యలు చేపట్టామని రెవెన్యూ అధికా రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవీంద్రనాయక్, సీఎస్ డీటీ ఫజలుల్లా, వీఆర్వోలు చంద్రమౌళి చంద్ర శేఖర్, డీలర్లు పాల్గొన్నారు.

## జీఎస్టీ వల్ల దేశంలోని ప్రతి పౌరుడికి ఉపయోగపడే జీవితం భీమా

విశాలాంధ్ర - మైదుకూరు : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో వచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల దేశం లోని ప్రతి పౌరుడికి ఉపయోగపడే జీవిత బీమా ప్రీమియం తగ్గుతుంది. విద్యార్థుల చదువులకు అయ్యే కర్చు తగ్గుతుంది. రైతాంగానికి ఉపయోగపడే యంత్ర పరికరాల పెట్టుబడి తగ్గుతుంది. పాలు పాల ఉత్పత్తులు, కిరాణా సరుకులు సరసమైన ధరలకే దొరకడం వల్ల దేశీయ వినియోగం పెరిగి తద్వార విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు మెరుగుపడి దేశం

ఆర్థికాభివృద్ధి చెంది ప్రపంచంలో 3 వ స్థానంకు త్వరలోనే చేరెదానికి కృషి చేసిన భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాచనూరు సుబ్బరాయుడు బిజెపి కడప జిల్లా ఉపాధ్యక్షులు,వల్ల దేవేంద్ర మైదుకూరు అర్బన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు రామిశెట్టి రామకృష్ణ, మృదంగం కిషోర్ మరియు పాములేటి నరసింహులు, యువనాయకుడు చిన్నదండ్లూరు విశ్వనాథ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

విశాలాంధ్ర - నంద లూరు : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యా వరణ పరిరక్షణకు పాటుపడాలని ఎన్ ఎస్ఎస్ పిఓ డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి పేర్కొన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నందలూరు పంచాయతీలోని అరుంధతి వాడలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్యాంప్ లో అన్నమాచార్య ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని కమ్యూ నికేషన్ స్కిల్స్ మీద అవగాహన కలిగించారని అన్నారు. దేశ భవిత యువత మీద నే ఆధారపడి ఉందని ఇలా యువకులు సామాజిక సేవలో పాల్గొనడం శుభపరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్వతి దేవి అలంకారంలో శ్రీ ఉమాదేవి అమ్మవారు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి ఎస్ఎన్ కాలనీ చెక్ పోస్ట్ వద్ద శివాల యం వద్ద వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవ రాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు శ్రీ ఉమాదేవి అమ్మవారికి ప్రధాన అర్చకులు నటరాజస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని పార్వతి దేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పర్యవేక్షకులు అరవపాటి శివగంగ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా ఆలయంలో దసరా శరన్న రాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## దసరా మహోత్సవానికి ఎస్పిని ఆహ్వానించిన ఆర్యవైశ్యులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులో అంగరంగ వైభవంగా జరగనున్న అమ్మవారి దసరా మహోత్సవాలకు కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌ను ఆహ్వానించారు. ఎస్పీ సానుకూలంగా స్పందించి ఉత్సవాలకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు దొంతు వెంకటసుబ్బయ్య, సెక్రటరీ అశోక్ ,జాయింట్ సెక్రెటరీ పుట్టా శివ. జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ యెలిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు కాంగ్రెస్ నేతలకు ప్రత్యేక విజ్ఞప్తి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులో ఓట్ చోర్ గద్దిచోడ్ లక్ష సంతకాల సేకరణ కార్య క్రమంలో భాగంగా శ్రీరాములు మాట్లాడుతూ బుధవారం సాయం త్రం 4-00 గంటలకు మైదుకూరు కడప రోడ్డులోని మసీద్ దగ్గర నుండి లక్ష సంతకాల సేకరణ జరుగుతుంది. కావున మైదుకూరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు అనుబంధ సంఘ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, హాజరుకావాలని కోరారు.

## దాహార్తి తీర్చాలని ఎంపీడీవోకు వినతి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం పరిధిలోని పెద్దినేని కాల్వ పంచాయతీ బేరివల్లిలో తాగునీటి సమస్య చేర్చాలని మండల డెవలప్మెంట్ అధికారి సుధాకర్ రెడ్డికి వినతి పత్రాన్ని మహిళలు గ్రామస్తులు అందజేశారు. భారీ వర్షాలతో పంచాయతీ మోటర్లు కాలిపోయాయని కాలిపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను తీర్చాలని కోరారు. పలుమార్లు అధి కారులకు చెప్పిన ప్రయోజనం లేకపోవడంతో తమ దృష్టికి తీసుకు వస్తున్నామని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి వెంటనే మరమ్మతులు చేయిస్తానని తెలిపారు.

## ఘనంగా మొదలైన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్లలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్న వరాత్ర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 22వ తేదీ నుండి రేపు నెల మూడో తేదీ వరకు ఈ ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహి స్తున్నారు. మొదటి రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకా రముతో వాసవి మాత దర్శనమిచ్చారు. శ్రీ గాయత్రీ దేవి అలంకారంతో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఆర్యవైశ్యులే కాకుండా పట్టణంలోని అందరూ అమ్మవారిని దర్శించుకుని పునీతులు అవుతున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ అనంతబోట్ల కృష్ణ కౌశిక్ శర్మ, అనంతభోట్ల సుబ్బరామ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ విశ్వనాధుల ప్రసాద్ శ్రేష్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన పోతుగుంట

విశాలాంధ్ర - రాజంపేట : శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్ గా నూతనంగా నియ మితులైన పోతు గుంట రమేష్ నాయుడు మం గళవారం విజయ వాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి తనను శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎంకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ నాకు శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కు, బిజెపి కేంద్ర రాష్ట్ర పెద్దలకు వివిధ క్షేత్రాల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు..అన్నదాన కార్యక్రమాలు

విశాలాంధ్ర -వీరబల్లి : స్థానిక సబ్ స్టేషన్ వెనకాల ఉన్న దుర్గమ్మ ఆలయంలో ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రత్యేక పూజ కార్య క్రమాలు నిర్వహిస్తారని ఆలయ ధర్మకర్తలు తెలిపారు మంగళవారం ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు అనంతరం విచ్చేసిన భక్తాదులకు మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి సొంత నిధులతో ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## హెచ్ఐవి బాధితుల పట్ల వివక్షత చూప వద్దు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: సమాజంలో హెచ్ఐవీ బాధితుల పట్ల ఎవ్వరూ వివక్షతను చూపవద్దని స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వీపీసీ జూనియర్ కళాశాల ఆవరణలో ఆర్ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఐఈసీ మొబైల్ వాహనం ద్వారా హెచ్ఐవీ, ఎయిడ్స్ చిత్రమాలికను ప్రదర్శించి యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆర్ఆర్ఎస్ మేనేజర్ పురుషోత్తం, ఐసీటీసీ కౌన్సిలర్ లోకేష్, సిబ్బంది జనార్దన్, కిరణ్, రెడ్డిబాష విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్వతీదేవి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి



విశాలాంధ్ర- నంద లూరు : నాగిరెడ్డి పల్లిలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి దేవి ఆలయంలో మంగళవారం పార్వతి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్య క్రమంలో ఆలయ అధ్యక్ష, కార్య దర్శులు యంబలూరు నరసింహాస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నర సింహ ప్రసాద్, మంచి కంటి నారా యణ, యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాలను రెండు పూట్ల శుభ్రపరచాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దేవీ నవరాత్రులు దసరా ఉత్సవాలు పురస్కరించుకొని దేవాలయ పరిసర ప్రాంతాలలో,మున్సిపల్ వార్డులను రెండు పూట్ల శు భ్రపరచాలని 13వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ రవిచంద్రా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. దసరా ఉత్సవాలను పురస్కరించు కొని పలు ప్రాంతాల నుండి ప్రొద్దుటూరుకు భక్తులు అధిక సంఖ్యలో చేరుకుంటారని, అలాగే భక్తులు పలు ఆలయాలను దర్శించుకుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. మున్సి పాల్టీలోని ప్రతి వార్డులోను ఆలయాలు ఉన్న ప్రాంతాలలో ప్రతి రోజు రెండుపూటల రోడ్లు, కాలువలు శుభ్రపరిచి ప్రజలకు అసౌకర్యం కలగకుండా మరియు అకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌ను వినతిపత్రంలో కోరారు.

## సంక్షిప్త వార్తలు

### శ్రీవారికి కంచు కిరీటం బహూకరణ

**విశాలాంధ్ర-పులివెందుల:** సింహాద్రిపురం పంచాయతీలో వెలసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి మంగళవారం దాతలు కంచు కిరీటం బహూకరించారు. ఆ మేరకు శ్రీవారి ఆలయంలో ఉండే మూల విరాట్ వారికి ఇత్తడి రతనాల కిరీటాన్ని సోమల చంద్రశేఖర్ రెడ్డి (ఎరువుల అంగడి) సభ్యులు వెంకట ప్రసాద్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి లు తయారు చేయించారు. దసరా వేడుకల కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు మహేశ్వర్ రెడ్డి, జయరామిరెడ్డి, హుస్సేన్ పీరా ల ఆధ్వర్యంలో ఈ కిరీటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

### నూతన రేషన్ కార్డులు పంపిణీ

**విశాలాంధ్ర-ఎర్రగుంట్ల:** ప్రభుత్వం పాత రేషన్‌కార్డుల స్థానంలో నూతనంగా స్మార్ట్ కార్డులను అందజేస్తున్న నేపథ్యంలో మంగళవారం మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో ఎన్డీఏ కూటమి సీనియర్ నేత బూచుపల్లి గంగాధర్ రెడ్డి గ్రామస్తులకు అధికా రులతో కలిసి వాటిని పంపిణీ చేశారు. గంగాధర్ మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలన్న ఆలోచనతో స్మార్ట్‌రేషన్ కార్డులను అందజేస్తుందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి మండల ఇన్చార్జి తప్పెట్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన జరుగుతోందని తెలియజేశారు. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి బాసటగా నిలవాలని బూచుపల్లి కోరారు.

### నగర కమిటీని సన్మానించిన శ్రీనివాసులు రెడ్డి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:** కడప నగర కమిటీకి ఎన్నికైన కొత్త సభ్యులను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆయన కార్యాలయంలో సన్మానించారు. తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడిగా మన్సూర్ అలీఖాన్, ఉపాధ్యక్షులుగా పసుపులేటి గౌతం కుమార్, ప్రధాన కార్యదర్శిగా ముక్కర సుబ్బారెడ్డి, బోసం వెంకటేష్ (శిలాస్,) ఆర్గనైజింగ్ సెక్రెటరీలు బాబా ఫక్రుద్దీన్, ఇప్పర్ల పూర్ణచంద్రరావు, సెక్రటరీలు, వెంకటేష్ ఆచారి, గోగుల శ్రీనివాసులు, నరేష్, ట్రెజరర్ మల్లీ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పార్టీ బలోపేతం కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నదే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం అన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు కడప నగర అభివృద్ధి, పార్టీ కార్యకలాపాల విస్తరణలో ముందుండాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో నగర కమిటీకి చెందిన నాయకులు, వెంకటసుబ్బయ్య, శివారెడ్డి, బాలకృష్ణారెడ్డి, రెడ్డయ్య యాదవ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్లను సిద్ధం చేయాలి

కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్:** పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్లను.. మండలాల్లో కూడా అక్టోబర్ 2వ తేదీ నాటికి నిర్మాణాలను పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్‌గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్‌తో ఉండాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే.. కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వం అమ లు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకా న్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యా ర్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే పూరి చేసి, అన్ని పరికరాలను ఏర్పాటు చేసి ట్రయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొ త్తం అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసి.. కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సీపీవో హజరత య్య, స్మార్ట్ కిచెన్స్ పర్యవేక్షకులు జోయల్ విజయ్ కుమార్, ఏపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తిఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

# భౌబోయ్

**విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం:** కుక్కలు బాబోయ్ కుక్కలు అన్ని గ్రామస్తులు పరుగులు పెడుతున్నారు. మండల కేంద్రమైన పిటిఎం గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువ అవ్వడంతో పలువురు కుక్క కాటుకు గురి అవుతున్నారు. పదుల సంఖ్యలో కుక్కలు ఉండడంతో వీటి బెడద ఎక్కువైంది. ప్రభుత్వ కార్యాలయం, బస్టాండు ఆవరణంలో, బహిరంగ ప్రదేశాల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. బస్టాండులో బస్టాండ్‌లో మాంసం దుకాణాల వద్ద గుంపులుగా కాసి ఉంటాయి దుకాణం నుండి మాంసం తీసుకుని వెళుతున్న వారిపై దాడికి దానికి పాల్పడి మాంసాన్ని లాక్కెళ్ళిన సంఘటనలు చాలా ఉన్నాయి. చికెన్ షాప్ లో వద్ద షాపు యజమానులు కోడి వ్యర్థాలను కుక్కలకు వేస్తుండడంతో కుక్కలు ఈ దుకాణాల వద్ద గుంపులుగా సంచరిస్తుంటాయి. గ్రామ సమీపంలో కోళ్ల ఫారంలు అధికంగా ఉండడంతో చనిపోయిన కోళ్లను ఫారం సమీపంలో పారవేస్తుడంతో కుక్కలు మాంసానికి అలవాటు పడ్డాయి. కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాల్సి ఉంది.

# జాతీయస్థాయిలో విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర-పులివెందుల:** ఈ ఏడాది 2025 తమ కళాశాల విద్యార్థులు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్) నిర్వహించిన పీజీ (ఏఐఈఈఏ) పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారని పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఐకార్ ప్రకటించిన ఫలితాల్లో కళాశాలకు చెందిన ప్రియాంక అనే విద్యార్థినికి దేశ వ్యాప్తంగా 3వ ర్యాంకు వచ్చిందని, ఈ ఫలితం కళాశాలకు, విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలిపారు. ఓబీసీ కేటగిరీలో సాయి దీప్తి అనే విద్యార్థినికి 22వ ర్యాంకు, షర్మిల అనే విద్యార్థినికి 42వ బ్యాంకు, ఎస్సీ కేటగిరీలో షకీనా అనే విద్యార్థినికి 43వ ర్యాంకు, హర్షవర్ధన్ అనే విద్యార్థికి 81వ ర్యాంకు, ఎస్టి కేటగిరీలో నితిన్ అనే విద్యార్థికి 24వ ర్యాంకు సాధించారని, తద్వారా పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు మరియు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. రాబోయే సంవత్సరంలో ఇటువంటి పోటీ పరీక్షల్లో మరింత మంది విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన ఆరుగురు విద్యార్థులను, ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణమైన కళాశాల అధ్యాపకులను అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ ప్రత్యేకంగా అభినందించారు. నుండి పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో, ఎం.టెక్ ఫుడ్ టెక్నాలజీ (ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్) కోర్సు కూడా ప్రారంభిస్తున్నామని డాక్టర్ మాధవ తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తులు పంపాలని తెలిపారు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు.

# పాలపిట్ట.. దసరా ప్రత్యేకతకు ప్రతీక

**విశాలాంధ్ర-తొండూరు:** దసరా పండుగ అనగానే మనకు గుర్తొచ్చే మొదటి సంకేతం పాలపిట్ట. ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర పక్షిగా గుర్తింపబడ్డ ఈ చిన్నపక్షి, తన ప్రత్యేక శబ్దం, పవిత్రత, శుభసూచకతతో ప్రసిద్ధి చెందింది. దసరా ఉత్సవాలకు పాలపిట్ట ప్రతీకగా నిలవడం కేవలం ఆచారంలో భాగం కాదు. ఇది ప్రకృతి, పండుగ, విశ్వాసం అన్న మూడు విలువలను కలిపే సాంస్కృతిక వారసత్వం. అందుకే దసరా రోజున పాలపిట్టను చూడాలనే ఆశ ప్రతీ ఇంట్లో కనిపిస్తుంది. పాలపిట్ట శరీరం చిన్నదే అయినా, అందమైన తెలుపు-గోధుమ రంగు కలయికతో ఆకర్షణీయంగా ఉంటుంది. దసరా రోజున పాలపిట్టను చూసిన వారు ఆ సంవత్సరం అంతా శుభఫలితాలను పొందుతారని ప్రజల విశ్వాసం. అందుకే ఈ పక్షి దర్శనానికి అపూర్వమైన ప్రాధాన్యం ఉంది.

**పురాణ గాథ**

పురాణాల ప్రకారం, రామాయణంలో శ్రీరాముడు రాక్షసుల వధ కోసం లంకకు వెళ్లే సమయంలో, విజయ సంకేతంగా ఒక చిన్నపక్షి దర్శనమిచ్చిందని చెబుతారు. అదే ఈ పాలపిట్ట. ఆ తరువాత నుండి దసరా పండుగ రోజున ఈ పక్షి దర్శనం శుభమని నమ్మకం ఏర్పడింది.

**ప్రజల విశ్వాసం**

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ దసరా రోజు ఉదయం పాలపిట్టను చూసి, "పలుకరించండి పాలపిట్టా, పండుగ వచ్చింది" అని పాడుతారు. ఆ పాటలోని సంతోషం, ఆశీర్వాదం పల్లెలను, పట్టణాలను ఒకేలా మమేకం చేస్తుంది. పాలపిట్ట చిన్న పురుగులను తినే పక్షి. అందువల్ల వ్యవసాయానికి మిత్రపక్షిగా నిలుస్తుంది. ప్రకృతిలో సమతుల్యతను కాపాడడంలో దీని పాత్ర ఎంతో విలువైనది.

### పేద ప్రజలకు వరం జీఎస్టీ స్లాబు

**విశాలాంధ్ర-పులివెందుల:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఈ జీఎస్టీ విధానం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 22 నుండి కొత్త జీఎస్టీ రేట్లు సె వర్తిస్తాయి. జీఎస్టీ జీఎస్టీ కేవలం రెండు శ్లాబ్‌లలో 5% లేదా 18% మాత్రమే ఉంటుందని, పనీర్, నెయ్యి, సబ్బు-షాంపూ వంటి సాధారణ నిత్య వస్తువులతో పాటు ఇంటికి ఉపయోగించే ఎలక్ట్రిక్ వస్తువులు, కారు, బట్టలు చెప్పులు మొదలగు వాటిపైన కేంద్ర ప్రభుత్వం బట్టలు, చెప్పులు, మొదలగు వాటిపైన కేంద్ర ప్రభుత్వం శ్లాబ్‌లో ఉంచింది. జీఎస్టీ రేట్లను జీఎస్టీమార్చడం ద్వారా పిండి, బియ్యం, పప్పులు, పాలు, నెయ్యి, వెన్న వంటివి కూడా చౌకగా దొరుకుతాయన్నారు. మొత్తంగా సెప్టెంబర్ 22 దొరుకుతాయన్నారునుండి దాదాపు 375 వస్తువుల ధరలు తగ్గుతాయి. ఈ చర్య ద్వారా వినియోగదారులకు ఆర్థికంగా లాభం చేకూరుతుంది, మార్కెట్‌లో సానుకూల ప్రభావం చూపుతుందని ఆశిస్తున్నాం అన్నారు. ఇది బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని వినియోగదారులనిర్ణయమని అభ్యున్నతికి దోహదపడే మరొక కీలక చర్యగా భావించవచ్చు అన్నారు.